# దేవుడూ నీ జాతివాడే

సునీత పౌడరు మరోసారి అద్దుకుని అద్దంలో తన ప్రతిబింబం చూసుకుని మురిసిపోయింది. ఇప్పుడు మురళి తననిచూస్తే......? మురళి పేరు తలచుకోగానే సునీత బుగ్గలు ఎర్రగా కందినయి. ఆమెకి తెలీకుండానే పెదాలు చిరునవ్వు నవ్వాయి. మళ్ళీ ఒకసారి అద్దంలో చూసుకున్నది.

బ్లూస్లీవ్‌లెస్ బ్లౌజ్, బ్లూ టెరిలిన్ చీర, క్రిందికిదువ్వుకుని ఎత్తుగా వేసుకున్న ముడి, ముడికి ఒక ప్రక్కగా నీలం పువ్వు, ముఖానికి తన రంగుకి సరిపడిన రోజ్‌కలర్ పౌడరు, పెదాలకి లిప్‌స్టిక్, కనీకన్పించనట్లు చిన్నబొట్టు, కుడిచేతికి చిన్నవాచి, ఎడంచేతికినీలంగాజులు, కాళ్ళకి నీలం చెప్పులు.

సునీతకి తన అలంకరణ చూస్తుంటే రాధ గుర్తొచ్చింది. రాధ సునీత స్నేహితురాలు. రాధ తండ్రికి హైద్రాబాద్ నుండి ట్రాన్స్‌ఫర్ అయి బందరు వచ్చారు. రాధ సునీత క్లాస్‌మేట్. ఇల్లుకూడ ప్రక్కప్రక్కల అవటంచేత వాళ్ళిద్దరిమధ్య స్నేహం బాగాకలిసింది.

రాధ స్వహాతాగా చాల చలకీ పిల్ల. అందరితోను సరదాగా వుండేది. కాలేజిలో మగ పిల్లలతో సయితం నిర్భయంగా మాట్లాడేది. రాధ అందగత్తె, అందులో మృదువుగా తీయ్యగా మాట్లాడి ఎదుటివారిని ఆకర్షించుకోగల నేర్పుగలది కావటంచేత ఆమె కమ్మని పలుకుల కోసం మగపిల్లలు తహతహ లాడిపోయేవారు. రాధ అంత పైగా అందరితో మాట్లాడేస్తుంటే చాలమంది ఆడపిల్లలకి జలస్సీగా వుండేది కూడాను.

"సునీ, రాధ రాలేదా?" విశ్వం బయటనుండే అరచుకుంటువచ్చేడు అన్నయ్య మాటలతో ఈలోకంలో పడ్డది సునీత.

"ఇంకా రాలేదు ... ఈపూట రాదనుకుంటాను, వాళ్ళింటికి ఎవరో వచ్చినట్లున్నారు..."

జి. వి. సాయికుమార్

"ఏవరోవస్తే ఈవిడగారు చేసే ఉద్యోగంఏమిటో? వస్తే సరదాగా కబుర్లు చెప్పుకోవచ్చును కదా... ఇంకాసేపటికి మావాళ్ళంతా వస్తారుకూడాను..." విసుగ్గా చేతిలో పుస్తకాలు టేబుల్‌మీద విసరి, సునీతవున్న గదిలోకి వచ్చి ఆమెని ఎగాదిగా చూసి సన్నగా ఈలవేసి,

"హల్లో, ఏమిటీ వేషం ?"

"ఏం బాగాలేదా?"

"ఏడ్చినట్లున్నది ... కటువుగా అన్నాడు విశ్వం.

ఆమాటకి సునీతకి నిజంగానే ఏడుపువచ్చినంత పనయింది.

"ఏం, రాధ చేసుకుంటే బావుంటుందా ? గంటలు, గంటలు పొగుడుతావుగా..."

ఫకాలున నవ్వేడు విశ్వం.

"ఒ, నాపిచ్చి చెల్లీ, అది వటి ముఖస్తుతేనా...వెధవ ప్యాషన్లు, అదీను...ఒకసారి బయటికి వెళ్ళి విను...దాన్ని గురించి ఎంతబాగా చెప్పుకుంటారో..."

"అదేమిటి, ఆ అమ్మాయి మాట్లాడితేనే చాలు అని చుట్టుచుట్టు తిరుగుతారుగా నీ ఫ్రెండ్సు అంతాను?"

"అవును"

"మరి మధ్య ఈ పాడు మాటలెందుకు?"

"ఆడదానితో మాట్లాడటం ఎవడికి సరదాగా వుండదే? ఆపిల్లకూ అందరితో డబ్బాలాగా వాగేస్తుందామె. మగవాడు మాట్లాడక ఏంచేస్తాడు?"

"మీవాళ్ళింత దుర్మార్గంగా అనుకుంటునారని రాధకి తెలిసి వుండదురా పాపం. "చెల్లీ, చెల్లీ" అంటూ కబుర్లు చెపుతావుగా? ఆ అమ్మాయితో, పోనీ, నువ్వయినా ఒకసారి హెచ్చరించరాదూ...?"

"ఈ రహస్యాలన్నీ చెప్పేస్తే, తరువాత నాతోమాత్రంమాట్లాడుతుందని నమ్మకం ఏమిటి...?"

"నువ్వు వాళ్ళు ఒకటేనేమిటే? రాధ నిన్ను సొంత అన్నలా చూస్తుంది తెలుసా?"

"ఏడిసింది లేవే, అదిఅన్నయ్య అన్నంత మాత్రాన, నేను దానికి అన్ననయితానా? సరదాగా కబుర్లు చెప్పాలికదాని, నేనుకూడా వూరికే "చెల్లీ, పిల్లీ," అంటాను. అదిసరే, అన్ని కబుర్లు చెవులు నిక్కబెట్టుకుని వింటున్నానుగాని,

(తరువాయి 25-వ పుటలో)

ఈ సంగతులేమున్నా రాధకి తెలిసినయ్యా, సుబ్బ్రరామకీర్తన పాడగలరు. నా సంగతి తెలుసుగా చిల్లీ అన్నాడు వెంకగా నవ్వేస్తూ.

విశ్వంమీద గొంతువరకు కోపం వచ్చిందామెకి కానీ మాట్లాడితే ఏమైన అంటుండేమోనని అతని వంక గుర్రుగా చూసింది.

“ముందా భోగంవేషం తీసెయ్ బయటకు వెళ్ళితే నీవెంట కూడ నాలుగు కుక్కలు పడగలవు.”

బయట మిత్రబృందం వచ్చిన కలకలంవిని బయటికి వెళ్ళాడతడు.

ఏరోయ్ ముఖం వేలాడేశావు? మన యూనివర్సల్ చెల్లెలు రాలేదేమిటి?

లేదురా ఎవరో వచ్చేరట.

పెళ్ళివాళ్ళు కాదుగదా?

దాని మొహం, దాన్నెవడు చేసుకుంటాడు...

విశ్వం మాటలు వింటుంటే సునీతకి అసహ్యం వేసింది.

మురళి తనకోసం ఎదురు చూస్తుంటాడేమో... వీళ్ళక్కడినుండి కదలరేం ఖర్మ' అనుకున్నది.

విశ్వం, అతని పటాలం రాధ గురించి వ్యాఖ్యానించుకుంటు బజార్లవెంట పడ్డారు.

సునిత తేరగ్గా వూపిరి పీల్చింది తల్లిని పిలిచి తలుపువేసు కొమ్మని బయటపడింది తనుకూడాను.

— మళ్ళీ ఆమె ఆలోచనలు మురళిచుట్టూ పరిభ్రమించసాగేయి





FOUR (4) GOOD REASONS
WHY
SMALL SAVINGS SECURITIES ARE GOOD FOR YOU.

1) They are safe ;
2) They give you attractive return ;
3) Thep help you, Plan your family future ; and
4) They are the life-time for our-country defence and development.

FOR VARIOUS SCHEMES FOR INVESTING YOUR SAVINGS
PLEASE APPROACH THE NEARST POST OFFICE

Issued by
STATE COMMISSIONER, NATIONAL SAVINGS
Board of Revenue, Hyderabad

ఈరోజు తనని చూసి మురళి ఎట్లావుతాడో తెలీదుగాని తులసి ముఖం మాత్రం మాడిపోయుంది మురళి మేనత్తకూతురు తులసి. ఆమె పుట్టినప్పుడే మురళి పెళ్ళాం అనిముద్ర వేసేశారు ఇంట్లో పెద్ద వాళ్ళు.

క్రితం రోజు—"నీకళ్ళు చూస్తూ యుగాలు గడిపేయచ్చు సునీ" అన్నాడు మురళి పార్కులో తన కళ్ళలోకి చూస్తూ.

ఆమాటలకి సిగ్గుతో మరింత వాలిపోయినయి ఆమె కళ్ళు.

"వూ నిజంగా?" అన్నది ఓరగా అతనివంక చూస్తూ.

"నీ అంత అందంగా పుట్టాలంటే తులసి - మరో వెయ్యి జన్మాలెత్తాలి..."

"కాబోయే శ్రీమతి గురించి మరి అంత హీనంగా మాట్లాడకు మురళి..." అన్నది సునీత అతని వుద్దేశ్యం తెలుసుకునేందుకు.

"ఛా, ఛా, ఆ పల్లెటూరి బైతునా పెళ్ళిచేసుకునేది.? ఈ జన్మలో పెళ్ళంటు చేసుకుంటే నిన్నే చేసుకుంటాను సునీ..."

చటుక్కున ఆమెచెయ్యి తన చేతిలోకి తీసుకుని ముద్దు పెట్టుకున్నాడతను.

— అతడిచొరవకి తెల్లబోయినా సిగ్గులో కంపించి పోయింది సునీత, మురళి అంత గొప్పవాడు, లక్ష రూపాయలు కట్నం తెచ్చే తులసిని కాదని తనని చేసుకోవటమా! తలచుకుంటేనేసిగ్గుముంచుకొస్తున్నదామెకి.

ఆలోచనలతో మురళి ఇంటికి ఎట్లావచ్చిందో ఆమెకి గుర్తులేదు. హాల్లో తులసి తల్లి ఎదురై "తులసి పైనవున్నదివెళ్ళమ్మా" అన్నది.

మెల్లగా మెట్లెక్కి, పైకివచ్చిన సునీత గదిలో మాటలువిని పై మెట్టు మీదే ఆగిపోయింది. కిటికీలో నుండి లోపలికి తొంగి చూసింది.

"ఛా ఎందు కేడుస్తావు...తులసి ..." ఆమెభుజం మీద చెయ్యివేసి కన్నీరు తుడుస్తు అడుగు తున్నాడు మురళి.

"నేను సునీత అంత అందంగా వుండను కదా బావా..."వెక్కిళ్ళ మధ్య తులసి గొంతు.

"ఛా. ఛా. అమా టెవరన్నారు ?"

"ఎవరో అనటం ఎందుకు ? నేను చూస్తునే వున్నానుగా అందుకే నేనంటే నీకిష్టంలేదు..."

సునీత గుండె టక, టకా కొట్టుకున్నది.

"ఇప్పుడే చెప్పేస్తాడేమో తులసికి. మురళి, తనని చేసుకోబోతున్నట్లు ... ఇంక తనిప్పుడు తులసి ముఖం ఎట్లాచూడ గలుగుతుంది..." అనుకున్నదామె.

"అదేం మాటలు తులసీ,నువ్వు పుట్టినప్పుడే నాభార్యవి తెలుసా?"

"అందుకే బావా, చిన్నప్పటి నుండి నామనసు నిండా నిన్ను నింపుకు బ్రతుకున్నాను, నన్ను అన్యాయం చేయవుకదూ?" అని చేతుల్లో ముఖం దాచుకుని ఏడ్చేసింది తులసి,

"నన్నింత అపార్థం చేసుకున్నావు తులసీ సునీతతో చనువుగా మాట్లాడతాననేగా నీకింత అనుమానం వచ్చింది... ? నీహృదయ సౌందర్యం ముందు దాని బోడి అందం ఎందుకు పనికివస్తుంది ? ఏదో కాలక్షేపణకి నాలుగు కబుర్లు చెపుతాను అంతే! అదయినా ఆ పిల్ల నాచుట్టు చుట్టు తిరిగి నా ప్రాణంతీస్తుంది. ఎంతయినా నీస్నేహితురాలు కదా, మాట్లాడకపోతే ఏమయినా అనుకుంటుందేమోనని గాని, దానితో నాకేంపనీ?

"అయినా మన అంతస్తెక్కడ? వాళ్ళ అంతస్తెక్కడ? కాణీకిగతి దానికి మనకి స్నేహం అంటేనే నలుగురు నవ్వుతున్నారు. మరి నువ్వేమో, నేనేదో ఆవిడగారిని వరించిపారేసి, పరిణయిమాడబోతున్నట్లు తెగ కంగారు పడుతున్నావు. నన్ను నమ్ము తులసి. ఈ మురళి ఎప్పుడూ నీవాడే..."

"నిజంగానా బావా?"

దానికి అతనేమి జవాబు చెప్పకుండ రెండు అరచేతుల్లోకి ఆమె ముఖం పట్టుకొని చటుక్కున పెదాలమీద ముద్దు పెట్టుకున్నా

శుభ వార్త



శరీరములో ఏ భాగంలోనైనా, వేరేదైనా ఎన్నాళ్ళనుండిబాధపడుతున్నా, అన్ని మొండివ్యాధులకు నాడీ పరీక్షలు డాక్టర్ ఎస్. ఎస్. రావుకు తెలుపండి. మీ సమీపపట్టణపు క్యాంపు తేదీకొరకు వ్రాయండి.

రావూస్ ప్రోడక్ట్సు

హైదరాబాదు-4 ఫోన్ ; 38498

డతను.

సునీతకి కాళ్ళక్రింద భూమి కదలిపోతున్నట్లయింది. మురళి సరిగ్గా నిన్నతనితో కూడ ఇట్లాగే మాటలాడేడు ఛా ఏం మగవాళ్ళు? వాళ్ళని నమ్మేదేలా? కాలక్షేపాల కోసం, సరదాల కోసం ఆడపిల్లల జీవితాలతో ఆడుకుంటున్నారు... తను కావల్సిగా ఈ మురళి చుట్టు చుట్టు తిరిగిందా? అతను కదు తనతో తీయ్యనికబుర్లుచెప్పి, పెళ్ళి చేసుకుంటానని చెప్పింది?

అక్కడ తన అన్న రాధని ఒక విధంగా మోసగిస్తుంటే ఇక్కడ మురళి తనని మరోవిధంగా మోసగించేడు.

పూర్తిగా తనజీవితం నాశనం కాకండ ఇప్పటికైనా కళ్ళుతెరి పించాడు దేవుడు రాధకూడ వీళ్ళ మాయనుండి తప్పించాలి విశ్వం ఎంత తన అన్న అయినా రాధ నాటి ఆడపిల్ల. అన్యాయంగా నలుగురి నోళ్ళలోపడి ఆమెజీవితం నాశనం అయిపోవటం తను సహించలేదు.

— గిరిక్కున వెనక్కి తిరిగి బరువెక్కిన గుండెతో ఇంటికివచ్చిన సునీత గుమ్మం లోనే ఆగిపోయింది

"ఫో, అన్నయ్యా, నువ్వెప్పుడు ఇంతే. అంతా గొప్పగా చెపుతావు..." గారంగా అంటున్నది రాధ.

హాల్లో సోఫాలో రాధా, విశ్వం ఎదురెదురుగా కూర్చుని వున్నారు.

"నిజం రాధా, నీ అంత అందంగా మన కాలేజీలో ఎవరున్నారు చెప్పు. దీపంపెట్టి వెతికినా, ఒక్కదాని ముఖాన్న కళా, కాంతు లుండవు. ఈ అన్నయ్య మాటలే నమ్మలేకా చెల్లీ!" అనాడు విశ్వం నాటకంలో డైలాగ్ లాగా.

సునీత ఆశ్చర్యంగా వింటున్నది. గంట ముందు రాధని హీనంగా తీసి పారేసిన విశ్వమేనా ఇప్పుడు ఇంత గొప్పగా ఆమెను పొగిడేస్తున్నాడు.

"ఛీ మగవాళ్ళు! తర తరాలుగా పొకుతూ రేకుతూ ఎంతగా ఎదిగిపోయావు? ఎదిగిపోయి ఆడదాన్ని ఎంత తెలివిగా వుపయోగించుకుంటున్నావు? దేవుడుకూడ నీజాతివాడే? లేకపోతే నీనెత్తిన కూడ ఒక మేకుకొట్టివుండేవాడు" అనుకుంటు అక్కడినుండి లోపలికి మెల్లగా కదలి వెళ్ళిపోయింది సునీత.!

30 సం. ల
అనుభవముతో
ఫౌంటెన్ కలములు ఎంతఖరీదు వయిననుసరే ఎటువంటి రిపేరు అయిననూ గ్యారంటీగా రిపేరు చేసి ఇవ్వగలము.
14 సి. టి. పాతపాళీలకు ఇరిడీయమ్ 'పాయింట్స్' (రీటిప్పింగ్) వేసి ఇవ్వగలము.
ఈక్రిందివారిని సంప్రదించండి
పెన్ సెంటర్
బోస్‌రోడ్డు, హనుమాన్‌చౌక్
తెనాలి, ఆం. ప్ర.

ఈరోజే మాపొదుపు కొనుగోలు స్కీములోచేరి లాభంపొందండి!
ఆల్ ట్రాన్సిస్టర్ 3 బ్యాండ్సు సెమీపోర్టబుల్ హేండిల్ మరియు టెలిస్కోపిక్ ఏరియల్‌తో సహా గ్యారంటెడ్ బెస్ట్ రిసెప్షన్
రూ. 12-50 మాత్రమే :
వివరములకు :
ఫోనోరమ సర్వీసెస్
జాంబాగ్, హైదరాబాద్

గ్రామ్స్ : "మైసూర్ కేఫ్"
దీపావళి పండుగ సందర్భంగా మా పోషకులకు శ్రేయోభి లాషులకు హృదయపూర్వక శుభాకాంక్షలు
నియోమైసూర్ కేఫ్
వెజిటేరియన్ రెస్టోరెంట్, బోర్డింగ్ అండ్ లాడ్జింగ్
స్టేషన్‌రోడ్, నాంపల్లి, హైదరాబాద్.